
## జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి


జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ భారతి హోలికేరి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే దశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగా అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని చేపట్టిన ప్రతికార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గా మాతా కరుణా కటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖసం తోషాలతో జీవించాలన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## వైభవంగా చౌడేశ్వరీమాత అఖండజ్యోతుల మహోత్సవం



**కొడంగల్, అక్టోబర్ 22(ప్రభాతవార్త) :** కొడంగల్ పట్టణంలోని చౌడేశ్వరీమాత ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా తొగుట వీరక్షత్రీయుల ఆరాధ్యదైవంగా కొలిచే చౌడేశ్వరీమాత అఖండ జ్యోతుల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం చౌడేశ్వరీమాత ఆలయం నుంచి అమ్మ వారిని పల్లకిలో గాడిబాయి శివాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ అమ్మవారికి గంగా జలాభిషేకంతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకొని ఆదివారం ఉదయం ఆలయం నుంచి అఖండ జ్యోతులతో పట్టణంలోని గొల్ల చౌడప్ప ఇంటి వరకు వెళ్లి అక్కడి నుంచి బోనాలతో అమ్మవారి అఖండ జ్యోతులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. దారిపొడవునా అఖండ జో ్యతులతో నృత్యాలు చేస్తు భక్తి పారవశ్యాన్ని చాటారు.


బిజెపి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్


బిజెపి మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థిగా అందెల శ్రీరాములు యాదవ్


బిజెపి కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా తల్లోజీ ఆచారి

# బిజెపి ఫస్ట్ లిస్ట్‌లో ముగ్గురికి చోటు

**రంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్21, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను భారతీయ జనతాపార్టీ ఆదివారం విడుదల చేసింది. మొదటి లిస్టులో రంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురికి అవకాశం లభించింది. కుత్బుల్లాపూర్ అభ్యర్థిగా కూన శ్రీశైలంగౌడ్, ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా నోముల దయానంద్‌గౌడ్, మహేశ్వరం అభ్యర్థిగా అందెల శ్రీరాములు అభ్యర్థులుగా మొదటి లిస్ట్‌లో ప్రకటించింది. జిల్లాలో 12 స్థానాలకు గాను ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది. అనంతరం నియమి తులైన అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేసి దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

# కొడంగల్‌లో వేడెక్కుతున్న రాజకీయాలు

### కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ ప్రచారాలు

### 6 గ్యారెంటీలతో కాంగ్రెస్,సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్


తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్, అక్టోబర్ 22ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో కొడంగల్ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో రాష్ట్రంలోనే కొడంగల్ నియోజకవర్గం అసక్తిని రేకెత్తిసుంది. ప్రధానంగా ఇక్కడ బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మద్య పోటీ నెలకొనడంతో రోజురోజుకు రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ గాలీ వీస్తున్నదనే ఊహాగానాల నేపథ్యంలో ఇక్కడి నుంచి పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి విజయం సాధిస్తే ముఖ్యమంత్రి కావడం ఖాయమని అప్పుడు కొడంగల్ రూపురేఖలు మారుతాయనే ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో బలంగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాక కొడంగల్ ఎమ్మెల్యేగా 5 పర్యాయాలు కొనసాగిన సీనియర్ నాయకులు గురునాథ్‌రెడ్డి ఈ సారి ఎలాగైనా కొడంగల్‌లో రేవం త్‌రెడ్డిని గెలిపించాలనే పట్టుదలతో గ్రామాల్లో ఉదృతంగా పర్యటిస్తుండడం కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి, కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాల్లో పర్యటిస్తుండడం ఆ పార్టీకి కలిసివస్తుంది. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరం పర కొనసాగుతుంది. కాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిపై విజయం సాధించిన పట్నం నరేందర్‌రెడ్డిని అధిష్టానం ఈ సారి కూడ బరిలో నిలుపడంతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ ఘూటర్ మంత్రి హరీష్‌రావు, మంత్రి పట్నం మహేం దర్‌రెడ్డిలు కొడంగల్‌పై ప్రత్యేక దృష్టి సారించి మరోసారి రేవంత్‌రెడ్డిని ఓడించాలనే పట్టుదలతో ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి గత వారం రోజుల క్రితం మద్దూర్ మండలంలో ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన ఓ ముఖ్యనాయకుడి నివాసంలో మంతనాలు జరిపి ఎలాగైనా తిరిగి బీఆర్ఎస్‌లోకి రప్పించేందుకు మంత్రి ప్రయత్నించినా ఫలించక పోవడం విశేషం. అంతేగాక గత రెండు రోజుల క్రితం కోస్గీ మండలం నుంచి అధికార బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ప్రధాన నాయకులు పలువురు కాంగ్రెస్ తీర్ధం పుచ్చుకోవడాన్ని తెలుసుకున్న మంత్రి మహేందర్‌రెడ్డి కోస్గీలో ఓ ప్రధాన నాయకుడితో ఆరా తీసినట్లు తెలిసింది. ఓ పక్క కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుండగా అదే సమయంలో బీఆర్ఎస్‌లోకి సైతం చేరికలు ఉపందుకోవడంతో జంపింగ్ జపాంగ్‌ల పర్వం ఏ పార్టీకి లాభం చేకూరుతుందో ఏ పార్టీకి కీడు తలపెడుతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే మరి.


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## నమ్మకద్రోహులకు తగిన గుణపాఠం చెప్తాం : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్

**కోట్‌పల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త;** నమ్మకద్రోహులకు తగిన గుణపాఠం చెప్తాం, మనోహర్‌రెడ్డి పరిగిలో పోటీ చేసి గెలువు, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో అయన మాట్లాడారు. తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా తాండూర్ ప్రాంతానికి ఎన్నో నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తుంది అని మనోహర్‌రెడ్డి కళ్ళకు కనిపించడం లేదా కావాలని తాండూర్ ప్రాంతంలో ప్రజలకు లేనిపోని అసత్యాలు ప్రచారం చేసుకుంటూ నమ్మకద్రోహం చేసే కొందరు నాయకుల ు కలుపుకొని బీఆర్ఎస్ పార్టీపై రోహిత్ రెడ్డిపై అసత్య ప్రచారాలు చేసే తాండూర్ ప్రజలు ఎవరు నమ్మరు అని కొందరు సముచిత స్థానం కల్పించలేదని అనడం ఆశాస్పదం ఒకరికి గతంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించారన్నారు. కోట్‌పల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆనంద్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనిల్ దొర, ఉప్పరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## సద్దుల బతుకమ్మ సంబూరం


బతుకమ్మలతో మహిళలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటు

### బిఆర్ఎస్‌కి ఓటువేస్తే మూడు పంటల కరెంటు : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారత రాష్ట్రసమితి పార్టీ కార్యాలయం కల్వకుర్తి భారసా అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, స్థానిక జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కడ్తాల్ మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో, ఏ రాష్ట్రంలో లేవని బడుగు బలహీన వర్గాల, నిరుపేదలను ఆదుకునే క్రమంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి దేశానికి దిక్సూచిగా మారారని అన్నారు. అదేవిధంగా ఓట్ల పండగ వచ్చిందని ఐదు సంవత్సరాల నుండి కానరాని ప్రతిపక్ష నేతలు కల్లబొల్లి మాటలు చెప్పడానికి ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు దీనిని గమనించి ప్రతిపక్షాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తల్లిలాంటి బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నారాయణరెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని ధ్వజమెత్తారు. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు చాలా చైతన్యవంతులని అభివృద్ధికి పట్టంకట్టే సైనికులని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అదే విధంగా త్రాగునీరు అందుతుందని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నాణ్యమైన తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలతో రైతులను నిరుపేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభు త్వమని, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని బిఆర్ఎస్‌కి ఓటేస్తే మూడు పంటల కరెంటు ఉంటుందని తెలిపారు. కల్వకుర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, జోగు వీరయ్య, లచ్చిరామ్‌నాయక్, గోపాల్, ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, లాయక్ అలీ, గంప శ్రీనివాస్, రంగయ్య, రామకృష్ణ, నరసింహ, నరెందర్‌రెడ్డి, బిక్షపతి, మహేష్, అశోక్, రామచంద్రయ్య, కృష్ణ, ఇర్షాద్, అంజి, నరేష్ పాల్గొన్నారు.

## అసమర్ధుడు మంత్రి మల్లారెడ్డి : ఎంపిపి సుదర్శన్‌రెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు22, ప్రభాతవార్తః**

మేడ్చల్ నియోజకవర్గంలో అసమర్ధ రాజకీయ నాయకుడు మంత్రి మల్లారెడ్డి అని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దగ దగ ఇంద్ర భవనాల లాంటి మెరుపులకు ఆదాయ వసరులను అందిస్తున్న మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయ ఓనమా లు తెలియని వ్యక్తి అసమర్ధ, అవివేకి, అజ్ఞాని లాంటి మల్లారెడ్డి వల్ల నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనకబడి ఉన్నా కూడా తన అధికార మందబలం డబ్బు విశృంలత్వంలో ప్రజలను ఏ మార్చి మళ్లీ ఎన్నికల్లో గెలిచి తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తృతం చేస్తామని భ్రమ పడుతున్న స్దానిక ఎమ్మెల్యే నుండి మేడ్చల్ ప్రజలకు విముక్తి చేసేందుకు ఆయన 5 ఏండ్ల పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ రూపంలో బిజెపి సమర శంఖం పూరించబోతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ఏడాదికి 5 కోట్ల చొప్పున 25 కోట్ల రూపాయల నియోజకవర్గ అభివృద్ధి నిధులకు గాను 1.9 కోట్ల మాత్రమే ఖర్చు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం హహో హోహో అంటూ సంకలు గుద్దుకునే నీరో చకరవర్తి లాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావడం ప్రజల దౌర్భాగ్యం అని మల్లారెడ్డి వల్లే వేసే పెన్షన్ల నుండి రైతు బందు పథకాల అమలు నియోజకవర్గంలో ఉన్న డొల్లతనంపై, వేగంగా విస్తరిస్తున్న ప్రాంతానికి తన అవగాహన లేమితో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి అభివృద్ధి నిధులు మంజూరు చేయించకుండా హస్య నటుడి వల్లే చేస్తున్న పనికిమాలిన పనులపై చార్జ్ షీట్‌ను విలేఖరులకు అందించడం జరిగిందన్నారు. ఈ యొక్క ఛార్జ్ షీట్‌లోని అంశాలే రేపటి రోజు మల్లారెడ్డి పతనానికి సోపానాలు అవుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో తూంకుంట బిజేపి అధ్యక్షులు పట్నం నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వంశిధర్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ నాయకులు అశోక్, గణేష్, వినయ్‌కుమార్, కాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన సర్పంచ్‌లు

### -కాంగ్రెస్ పార్టీలో పెద్దఎత్తున చేరికలు


కాంగ్రెస్ చేరిన ప్రజాప్రతినిధుల దృశ్యం

**తాండూరు టౌన్ అక్టోబర్22, ప్రభాతవార్త :** గులాబీ పార్టీకి చెందిన బషీరాబాద్ మండల సర్పంచ్‌లు బీఆర్ఎస్‌కు, అధికార ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి భారీ షాకిచ్చారు. తన సొంత మండలంలోనే వ్యతిరేకత మొదలైంది. మండలంలోని పది గ్రామాల సర్పంచ్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇంకా మున్ముందు పెద్ద ఎత్తున భారీ చేరికలు ఉంటాయన్నారు. ఎంతోమంది నియోజకవర్గంలోని కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సర్పంచ్‌లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు భీమప్ప ,ఉప సర్పంచ్ మల్లేష్ (మసాన్‌పల్లి ), విష్ణువర్ధన్ రెడ్డి (గోటిక గుర్ధ), పద్మచందర్ (కుప్పన్ కోట్), శాంతి (భోజ్య నాయక్ తండా, సునీత సేవ్యా నాయక్ ,సుని సత్యం, శ్వేత ఉపసర్పంచ్ (కోరివిచేచ్), సూర్య నాయక్ (బాబు నాయక్ తండా)దేవసింగ్ (హక్య నాయక్ తండా), సుభాష్ (బాద్గపూర్), అనురాధ వెంకట్ రెడ్డి, (కంసాన్‌పల్లి) పద్మమ్మ, ఉప సర్పంచ్ శ్రీధర్, ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : తహశీల్దార్

**కొడంగల్, అక్టోబర్ 22ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కొడంగల్‌లో స్పెషల్ టాస్క్‌ఫోర్స్, పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు పైగా డబ్బులు ఉంటే వాటికి సంబంధించిన సరైన ధృవపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ ఎస్‌టీ సిబ్బంది, ఎస్సై భరత్‌రెడ్డి, రెవెన్యూ సిబ ్బంది ఉన్నారు.


వాహనాల తనిఖీలు చేపట్టిన తహశీల్దార్

# పచ్చి అబద్ధాల కోరు కెసిఆర్ !

### లంబాడీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలి

### కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకల జనులు బాగు పడుతారు

### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ నేతల పిలుపు

**నందిగామ అక్టోబర్ 22, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలన్ని మోసపూరితమైనవని, తెలంగాణ ప్రజల్ని మరో సారి మోసం చేసే హామీలు ఇచ్చారని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు విమర్శించారు. ఆదివారం నందిగామ మండలం తాటిగడ్డతండాలో బీఆర్ ఎస్ నాయకుడు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవితాలను మారుస్తాయన్నారు. మా ప్రయాణం షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తోనే సాగుతుందన్నారు. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా మరోసారి ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ఇక మోసపోరని బీఆర్ఎస్ పాలనకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. బతుకు తెలంగాణ కోసం సకలవర్గాలు సబండ వర్గాలు ఏకమై ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని వారు పిలుపునిచ్చారు. యువ నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను అందరం కలిసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. తాటిగడ్డ తండాకు వచ్చిన వీర్లపల్లి, చౌలపల్లి ఎంఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు చెరుకోవడంతో తాటిగడ్డ తండా పరిసరాలు జన సంద్రాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లెల రాంరెడ్డి, దేపల్లే శంకరయ్య గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్, చంద్రాపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, జె.సుదర్శన్ గౌడ్, జెనిగే జగన్, సర్పంచ్ అంబటి ప్రభాకర్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, సంతోష్ పాటిల్, ఆకుల జ్ఞానేశ్వర్, రాదకృష్ణ, రూఫ్ సింగ్, పాత్లవత్, శ్రీను నాయక్, హన్మంతు, నాగేష్, మల్లేల గణేష్, తౌర్య వినోద్, తదితరులున్నారు.


తాటిగడ్డ తండాలో అంగవికలాగురాలు సోనితో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

## పదవులు పొంది సముచిత స్థానం ఇవ్వలేదని చెప్పడం సిగ్గుచేటు

### నమ్ముకున్న వ్యక్తులకు న్యాయం చేసే వ్యక్తి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

### వర్కింగ్ ప్రెసిడెంట్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పార్టీలో పదవులు పొంది సముచిత స్థానం ఇవ్వలేదని చెప్పడం సిగ్గుచేటని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సిములు, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి, యువనాయకులు కిరన్ ఆరోపించారు. మండల సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, జి.క్రిష్ణరెడ్డి తదితరులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వారు పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్ముకున్న వ్యక్తులకు న్యాయం చేసే ఒకే ఒక వ్యక్తి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అని అన్నారు. నెల రోజుల క్రితం కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ పదవి కొమ్ము గోపాల్‌రెడ్డి భార్య మాణెమ్మకు ఇచ్చిందెవరని ప్రశ్నించారు. చైర్మెన్ పదవి కోసం పలువులు ఆశావాహులు ఉన్న వారందరిని కాదని సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి అని అతడి బార్యకు చైర్‌పర్సన్ పదవి ఇస్తే సముచిత స్థానం ఇవ్వలేదని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. కొమ్ము గోపాల్‌రెడ్డికి దమ్ముంటే చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఎస్.నారాయన్‌రెడ్డికి మండల బిఆర్ ఎస్‌పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చిందెవరో ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. సోసైటి చైర్మెన్‌గా నారాయన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డెనని, కాని ఆ పదవి ఎంఎల్‌సి వర్గానికి చెందిన వ్యక్తికి లభించిందని అన్నారు. స్వంత పనులతో పాటు లక్షలాది రూపాయిల కాంట్రాక్ట్ పనులు చేసుకొని తగిన గుర్తింపు ఇవ్వలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు. వారంతా బిఆర్ఎస్‌ను వీడినంతా మాత్రానా పార్టీకి వచ్చిన నష్టమేమిలేదని తేల్చిచెప్పారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తు, ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మండలం నుంచి 6 వేల మెజార్టీ సాధించి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన తాండూరులో ఎమ్మెల్యేగా గెలిచేది పైలెట్ రోహిత్‌రెడ్డెనని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు రుద్రారం అంజిల్‌రెడ్డి, శిబ్లి, కోటి, బోయిని నర్సిములు, రాము, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## నర్సయ్య కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**బంట్వారం, అక్టోబరు 22, ప్రభాతవార్త;** బంట్వారం మండల పరిధిలోని రోంపల్లి గ్రామానికి చెందిన నర్సయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అయన ఇంటి వెళ్ళి వారి బౌతిక కాయాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట పార్టీ కార్యకర్తలు ఉన్నారు,


రోంపల్లిలో ఆనారోగ్యంతో మృతి చెందిన నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

# కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు



పూర్వవిద్యార్థుల సమ్మేళనం పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

## అపూర్వం సమ్మేళనం

**చౌడాపూర్ అక్టోబర్22,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడాపూర్ కు చెందిన 2003-04 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఆత్మాపహంగా జరిగింది. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు పాఠాలు బోధించిన గురువులు ఒకే వేదికపై అపూర్వ సమ్మేళనంలో ఏకమై ఆనాటి పాఠశాల విద్యా జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనంలో జబర్దస్త్ నటులు,సద్దాం,భాస్కర్,సందీప్ కామెడీ స్కిట్లను ప్రదర్శించారు.సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారిణి సింధు నాట్యంతో అలరించింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థులు, రాజేష్, కరుణాకర్,అశోక్,శ్రీనివాస్, ఇస్మాయిల్, గని,నరేందర్,భీమాజీ,తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో

**-ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ రమేష్ గౌడ్**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ అక్టోబర్22,ప్రభాతవార్త :** త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సిఎం కెసిఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ అన్నారు.ఆదివారం నందిగామ గ్రామ మండలం రంగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బిజెపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.ప్రజా సంక్షేమే ధ్యేయంగా బడుగు,బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ తోట మహేందర్,గోవు రవి కుమార్,హన్మంత్ రావు,కల్వ కోలు శేఖర్ గౌడ్,తోట భాస్కర్,శ్రీనివాస్,రామచెంద్రి,జింకల శ్రీ నివాస్, ఆవుల అంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్‌కు నాది భరోసా

**లంబాడీలకు హామీ ఇచ్చిన వీర్లపల్లి శంకర్**

**నందిగామ అక్టోబర్22,ప్రభాతవార్త :** మీ భవిష్యత్తు నాది భరోసా అంటూ తాటిగడ్డ తండా ప్రజలకు షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నందిగామ మండలం తాటిగడ్డ తండాలో పర్యటించి ఓటర్లకు ముచ్చటించి గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాటిగడ్డ తండాకు చెందిన అంగవికలాంగురాలు సోని ఇంటికి వెళ్లి ఆమె బాగోగులు అడిగి తెలుసుకున్నారు.తాను గెలవగానే మెట్టమొదటి పనిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని ప్రతి ఒక్కరూ తనని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.వీర్లపల్లి వెంట కాంగ్రెస్ నాయకులు జెట్పాల్ లక్ష్మణ్ నాయక్,తేర్యా,పాత్యనాయక్ శ్రీను నాయక్,రూప్‌సింగ్, వినోద్,కె.బద్రు,జే.ధర్మా,ఆర్ సోమ్లా,జే.రాంజీ,ముకేష్,తదితరులు ఉన్నారు.

## అమ్మ చల్లని చూపు అందరిపై ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్**



అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 22,(ప్రభాతవార్త):** అమ్మలనుగన్న అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రాత్రి జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అమ్మవారు ప్రజలను చల్లగ చూసి వారి కోరికలను తీర్చాలని వేడుకున్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగ పండాలని కోరుకున్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉంటేనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, ఎంపిటీసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసి రజిత వెంకటయ్య,సర్పంచ్‌లు రాపోల్ బాల్‌రాజు, గోపాల్, యాదయ్య, నాయకులు నర్సింహులు, సలీమ్, గోబ్రియానాయక్, మల్లయ్య, హసన్, సురేందర్, భాస్కర్, చంద్రబాబగౌడ్, ధామోదర్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**మర్పల్లి అక్టోబర్ 22ప్రభాతవార్త :** పంచలింగాల్‌కి చెందిన సోమారపు మొగులమ్మ (32(అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందగా ఈవిషయా న్ని తెలుసుకున్న యస్.కే ఆర్ ట్రస్టు ఛైర్మన్ జిల్లాగ్రంథాలయా మాజీ ఛైర్మన్ కొండల్‌రెడ్డి,అంత్య క్రియలనిమిత్తం వారి కుటుంబానికి5 వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు.అలాగే గణాపూర్ గ్రామా నికి చెందిన జాని మొల్లయ్య (82) ఆదివారం మృతిచెందగా వారి కుటుంబానికి5వేల రూపాయల ఆర్థికసహాయం చేయగా పట్లూర్ ఎంపిటిసి స్వప్నసురేశ్ 5 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. పంచలింగాల్ ఉపసర్పంచ్ చంద్రశేఖర్,మొగులయ్య, మల్లేశ్, సంగయ్య, సాయులు, ఘనాపూర్, నాయకులు సురేశ్‌కుమార్, సురేశ్ మృతులకుటుంబాన్ని పరామార్శించి ఆర్థిక షహాయాన్ని అందజేశారు.



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్ శ్వేత పాండురంగారెడ్డి



వివిధ గ్రామాలకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం

**కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి పోయిన ప్రజలుకాంగ్రెస్ పార్టీద్వారానే న్యాయమైన పాలన అందుతుందని గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపుచూస్తున్నారని వారి ఉత్సాహం చూస్తుంటే జరుగబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తుందని జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, వైస్ ఎంపిపి గంగుల శమంతప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆధివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ క్రిష్ణానాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె రాణాప్రతాప్‌రెడ్డి ల అద్వర్యంలో కొత్తూరు, బేగరికంచ, చిప్పలపల్లి, సాయిరెడ్డిగూడ, గ్రామాలకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పార్టీ ముఖ్య నేతల సమక్షంలో పెద్దసంఖ్యలో వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మడం గ్పేట మాజీ వైస్ చేర్మెన్ చిగురింత నర్సింహ్మారెడ్డితో కలిసి హజరైన నాయకులు మాట్లాడారు. తెలంగాణ ప్రజల అకాంక్షలను గుర్తించిన కాంగ్రేస్ పార్టీ ప్రజల అకాంక్షలమేరకు ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందన్నారు. సాదించుకున్న తెలంగాణ లో ప్రజల అకాంక్షలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అదికామే పరమావదిగా సాగిన వీరిపాలనను సాగనంపడానికి తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని జరుగబోయే ఎన్నికలలో నిరూపితం కానున్నదని జోస్యం చెప్పారు. రాష్ట్ర విభజనసమయంలో ప్రకటించిన హమీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నియంత పాలన సాగిస్తు ప్రజల సమస్యలను గాలికివదిలేసిందన్నారు. ఎన్నికలు సమీపించిన సమయంలో కాగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించగానే అవే కాపీ కొడుతు మానుఫాస్టోలో అవే పథకాలను రంగుమార్చి బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిందని కాపీ కొట్టడంలో తగకు తానేసాటి అన్నచందంగా బిఆర్ఎస్ పార్టీ నిరూపించుకున్నదని ఎద్దేవ చేశారు. ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు.జరుగబోయే ఎన్నికలలో ప్రతికార్యకర్త ఇక సైనికునిగా పనిచేసి ప్రభుత్వ వైపల్యాలను ప్రజలకు వివరించాలనికాంగ్రేస్ పార్టీని గెలిపించుకోవాలని పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారకమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, నాయ కులు జగన్, అజీజ్, హంజద్, నర్సింహ్మాచారి, కె మదన్‌పాల్‌రెడ్డి, జగదీశ్వర్, రాఘవేందర్‌రెడ్డి, కె పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, వెంకట్‌రాంరెడ్డి, సులేమాన్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న యువ నాయకుడు మురళీయాదవ్, తదితరులు.

## ముగిసిన అంజయ్యయాదవ్ క్రికెట్ టోర్నమెంట్

**- విజేతగా కొందుర్గు, రన్నర్‌గా చించోడ్ టీంలు**

**- విజేతలకు బహుమతులు అందజేసిన యువ నాయకుడు మురళీయాదవ్**

**షాద్‌నగర్, అక్టోంబర్ 22, (ప్రభాతవార్త) :** గత 20 రోజులుగా షాద్‌నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో కొనసాగుతున్న అంజయ్యయాదవ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. అదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కొందుర్గు, చించోడ్ టీంలు తలపడగా కొందుర్గు జట్టు విజయం సాధించింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు, యువ నాయకుడు మురళీయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు, రన్నర్‌గా నిలిచిన జట్టులకు ప్రోత్సహ బహుమతులు అందజేశారు. అదేవిధంగా గెలుపొందిన జట్టుకు రూ.50వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 30వేల రూపాయల నగదు బహుమతులను సహితం అందజేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ జూపల్లి శంకర్, నందిగామ శ్రీను, రాజేష్ పటేల్, వగ్గ కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌పార్టీలో చేరిక

**బొంరాస్‌పేట్,అక్టోబర్22,ప్రభాతవార్త :** కాంగ్రేస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్,బూరన్‌పూర్,మదన్‌పల్లి తాండ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్,పార్టీ నాయకులు తెలిపారు. బూరన్పూర్, మదన్‌పల్లి తాం డకు చెందిన 50మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాం దార్‌పూర్ గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీ కండు వా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మల్లికార్జున్, రాంరెడ్డి, రాఘవేం దర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**-బిఆర్ఎస్ నాయకులు రవిగౌడ్,రమణరెడ్డి**

**బొంరాస్‌పేట్,అక్టోబర్22,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్,గ్రామ రైతుబంధు అధ్యక్షులు రమణరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. రైతులకు ఉచిత విద్యుత్,రైతుబంధు, రైతుబీమా పథకాలు, మహిళ లకు, వృద్ధులకు,ఒంటరి మహిళలు,వికలాంగులకు పెన్షన్లను పెంపు,దళితబంధు, బిసిబంధు, గ్రామాల్లో పరిశుద్ధ్యం, పరిశుభ్రత,సీసీ రోడ్లు,క్రీడాస్థాలాలు, వైకుంఠధామాలు వంటి అనేక సంక్షేమపథ కాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి పట్నం నరేందర్‌రెడ్డిని కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిపించాల న్నారు. సర్పంచ్ నారాయణ,దేవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రతి తండాకు, ప్రతి పల్లెకు అండగా కాంగ్రెస్ జెండా..

**-ఇతర పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు**

**కొత్తూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** గిరిజన రిజర్వేషన్‌తో పాటు అటవీహక్కుల కల్పన, తండాల్లో మౌలిక వసతుల కల్పన తదితర గిరిజన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయంలోనే జరిగాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూర్ ఎంపీటీసీ ఇందూరి సత్యమ్మ తన తనయుడు శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి ఆదివారం వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాసుందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీతో పాటు కొత్తూర్ తండాలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను అన్ని విధాల మోసం చేసిందని, ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని పాటించకపోవడంతో విద్యా ఉద్యోగ రంగాల్లో వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు గొంగోళ్ల హరినాథ్‌రెడ్డి, కొత్తూర్ మాజీ సర్పంచ్‌లు జె.సుదర్శన్‌గౌడ్, జగన్, క్రాంతిరెడ్డి, నందిగామ ఎంపీటీసీలు కృష్ణ, కుమారస్వామిగౌడ్, దేపల్లి శంకరయ్య గౌడ్, శ్రీనివాస్, గోవింద్‌నాయక్, అంజినా యక్, తండావాసులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

## పరిగిలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**పరిగి అక్టోబర్22,ప్రభాతవార్త :** పరిగి మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయని గత 45 సంవత్సరాల నుంచి కాంగ్రెస్,బిజెపిలు చేయలేని అభివృద్ధి పనులు బిఆర్ఎస్ 9 సంవత్సరాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.రైతులకు రుణమాఫీ,రైతుబందు,రైతు బీమా ,24 గంటల విద్యుత్ పెన్షన్,కళ్యాణ లక్ష్మి,అనేక సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలను మభ్యపెడుతుంది. మీరు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.నన్ను మరోసారి ఆదరించండి పరిగిని అబివృద్ధి చేసి చూపిస్తా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అరవింద్ రావు,మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేందర్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు,బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ అశోక్ కుమార్,సీనియర్ నాయకులు ప్రవిణ్ రెడ్డి,ప్రతిమారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

**యాలాల అక్టోబరు 22,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తోందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే యాలాల మండలంలోని కమాల్‌పూర్,ముద్దాయిపేట, జుంటుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.ప్ర చారంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.ఈ సందర్భంగ కమాల్‌పూర్ గ్రామానికి చెందిన మహిళలు, యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు టిఆర్ఎస్ వైపు ఉన్నారని,భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువస్తోందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం ఎమ్మెల్యే మహిళలతో కలిసి బతుకమ్మ కోలాటం ఆడారు. పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,నాయకులు కరణం పురుషోత్తంరావు,సిద్రాల శ్రీనివాస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కొత్తూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి మాత నావరాత్రి ఉత్సవాలో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి గ్రామ పెద్దలు దేవేందర్‌యాదవ్, సుదర్శన్‌గౌడ్‌తో పాటు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదానం దంగౌడ్, గోవింద్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి, గణేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బండి కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, సిద్దు మాస్టర్, చిన్నారెడ్డి, టి.రమేష్, బండి సాయిచారి, రఘు, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# పార్టీ మారిన లుచ్చాగాళ్లని తరిమికొట్టండి

**కన్నతల్లి లాంటి పార్టీని వదలడం సిగ్గుచేటు**

**తాండూరులో గెలిచేదీ బీఆర్ఎస్ పార్టీనే**

**పార్టీకి ద్రోహం చేసిన వారిని వదిలిపెట్టేది లేదు**

**ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**

**తాండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** డబ్బుల కోసం పార్టీ మారుతున్న లుచ్చాగాళ్లను గ్రామాలలోకి రాకుండా తరిమి కొట్టాలని.. గ్రామాలలోకి వస్తే బట్టలూడదీసి నిలదీయాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సంచలన వార్నింగ్ ఇచ్చారు. కన్న తల్లి లాంటి పార్టీని వదలడం సిగ్గుచేటని అన్నారు. ఆదివారం తాండూరులోని తన నివాసంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. డబ్బుల కోసం కక్కుర్తి పడి కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేస్తున్న నాయకులను గ్రామాలలోకి రాకుండా తరమికొట్టాలన్నారు. అన్నం పెట్టిన ఇంటికి కన్నం వేయడం కొంతమంది నైజమని అన్నారు. ఇలాంటి లుచ్చాగాళ్లను గ్రామాలలో బట్టలూడ దీసి నిలదీయాలని చెప్పారు. గత ఐదేళ్లుగా పార్టీలో ఉన్న ప్రతి నాయకునికి సముచిత స్థానం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ముందు డబ్బుల కోసం పార్టీ మారడం దారణమన్నారు. బీఆర్ఎస్ పార్టీలో వారికి ఏం తక్కువ అయిందని ప్రశ్నించారు. వారి వద్ద చెప్పుకోవడానికి సమాదానం కూడా లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కొందరు కావాలనే బీఆర్ఎస్ పార్టీని బదలాం చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. తాండూరులో గెలిచేది కూడా బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. పార్టీ మారిన లుచ్చాగాళ్లను వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయని.. తప్పును తెలుపుకొని వెనక్కి వస్తే ఉపేక్షిస్తామని అన్నారు. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాండూరు ప్రజలుకు ఇచ్చిన హామీ కోసం, తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నానని చెప్పారు. గతంలో తనకు రూ.100కోట్లు ఆఫర్ ఇచ్చానా కలన్నతల్లి లాంటి పార్టీని, నమ్ముకున్న తాండూరు ప్రజలను మోసం చేయరాదని.. నన్ను కొనాలని ప్రయత్నించిన బీజేపీ ద్రోహులను కటకటాల్లోకి పంపించానని గుర్తు చేశారు. బీజేపి కుట్రలను భగ్నం చేసిన తనకు సీఎం కేసీఆర్ తెలంగాణ ఆణిముత్యంగా బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు. డబ్బుల కోసం ప్రలోభాలు చేస్తున్న నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వీణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విఠల్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు రవిగౌడ్, సిద్రాల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, అజయ్‌ప్రసాద్, శ్రీనివాస్‌చారీ, రాంలింగారెడ్డి, వివిద మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని సీనియర్ నాయకులు ఎస్.నారాయన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి,పి.మధుసూధన్‌రెడ్డి, యువనాయకులు బుయ్యని అభిలాష్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి రియాజ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లితాండా, గాజీపూర్, బుద్దారం, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్ గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలతో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు పథకాలలో మహలక్ష్మి ద్వారా మహిళకు రూ.2500, వంట గ్యాస్ ధర రూ.500,గృహజ్యోతి ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఉచితం, రైతు బంధు ఎకరాకు రూ.15 వేలు,కౌలు రైతులకు రూ.12 వేలు, యువవికాసం తదితర పథకాలతో రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని అన్నారు. హమీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయంలో ప్రతిఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు నసీర్,బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జోగు సాయప్ప, బంటు భీమయ్య, యువనాయకులు శరత్ తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించండి : కొండల్‌రెడ్డి

**మర్పల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త 22:** వికారాబాద్ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికలలో విజయం తధ్యమని జిల్లా గ్రంథాలయా మాజీ చెర్మన్ కొండల్‌రెడ్డి,మార్కెట్‌మాజీ ఛైర్మన్ రామేశ్వర్,మాజీ యువజననాయకులు సురేశ్‌లన్నారు. ఈనెల 27 నుండి మండల కేంద్రంలోని కొంశట్‌పల్లి గ్రామంనుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని వారు తెలిపారు.కల్లిబొల్లి మాటలతో కాలం గడిపిన బిఆర్‌యస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పుతారనీ వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను,2 లక్షల రుణమాఫి పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి వివరించాలనీ ప్రతికార్యకర్త ఒక సైనికునిలా పనిచేసి ప్రసాద్ కుమార్ విజయానికి కృషి కోరారు.

## అనారోగ్యంతో మాజీ సిఇఓ మృతి

**పరామర్శించిన చైర్మన్,డైరక్టర్**

**బషీరాబాద్,అక్టోబర్ 22,ప్రభాతవార్త:** నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ సిఇఓ బోయిని శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నావంద్గి పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి మృతుడి కుటుంబానికి పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం 9వే రూపాయలను సంఘం తరుపున ఆర్థిక సహాయం అందజేశారు.సిఇఓ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో డైరక్టర్ హన్మంత్ రెడ్డి,క్యాషియర్ ఫారుక్ ఉన్నారు.

## ఆనాటి జ్ఞాపకాలు మదురాతి మధురం

**ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు**



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** గుర్తు కోస్తున్నాయి.. గుర్తు కోస్తున్నాయి.. ఆనాటి జ్ఞాపకాలు మదురాతి మధురం అంటు పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్‌లో 2002-2003 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు.. చేసిన అల్లరి పనులు, పంతులు వేసిన మొట్టి కాయలు, ఆడిన ఆటలు పాడిన పాటలను గుర్తుచేసుకుంటు పాత జ్ఞాపకాల ను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యా యులు సుభాన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, హన్మంతు, రవి కుమార్, రవింద్రబాబు, బాస్కర్, సంజీవ్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## మేడ్చల్ డీసీసీ కార్యదర్శిగా అంజనేయులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదరి ్శగా ఉల్లి అంజనేయులు నియమితులయ్యారు. ఈమే రకు టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన అంజనేయులు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండటంతో ఆయనకు జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణ అధ్యక్షులుగా పని చేసిన అంజనేయులు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ తనను జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా, మున్సిపల్ నాయకులతో కలిసి సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఘట్‌కేసర్ మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా తీరొక్క పూలను సేకరించి పసుపుతో గౌరమ్మను చేసి పూజ చేసిన అనంతరం బతుకమ్మలను తయారు చేశారు. నవరాత్రుల్లో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, వెంకటాపూర్, తేనుగూడెం, ఘణాపూర్, లింగాపూర్, చౌదరిగూడ, మక్తా, సాదత్‌ఆలీగూడ, వెంకటాద్రిటౌన్షిప్, జోడిమెట్ల, విజయపురికాలనీ, వైష్ణవినగర్, స్వర్ణగిరికాలనీ తదితర గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ లయబద్దంగా బతుకమ్మ ఆడారు. పలు చోట్ల డీజే సౌండ్స్ ఏర్పాటు చేయగా మహిళలు బతుకమ్మ పాటలతో దాండియా, కోలాటం ఆడుతూ సందడి చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రజలు దుర్గామాతను దర్శించుకున్నారు. సర్పంచులు బైరు రమాదేవి, నిరుడి గీత, చిలుగూరి మంగమ్మ, వార్డుసభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

